రైతులందరికీ రుణమాఫీ చేయాలి

మెదక్ జిల్లా కేంద్రంలోని హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్ద మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి

వెల్దుర్తి: రుణమాఫీ చేయాలని అంబేద్కర్ చౌరస్తాలో ఆందోళన చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చిలిపిచెడ్ రుణమాఫీ చేయాలని ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, రైతులు

పెద్దశంకరంపేటలో ర్యాలీ నిర్వహించి ధర్నా చేస్తున్న మండల బీఆర్ఎస్ నాయకులు, రైతులు

- ఏకకాలంలో పంట రుణమాఫీ చేయాలి
- అబద్ధాలు చెప్పి అన్నదాతలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- దేవుళ్లపై ఒట్టేసి, మర్చిపోయిన సీఎం రేవంత్‌రెడ్డి
- బీఆర్ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో ర్యాలీలు, ధర్నాలు

కౌడిపల్లి: జాతీయ రహదారిపై ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, రైతులు

కొల్చారం బస్టాండ్ వద్ద ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, రైతుల

శివ్వంపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న రైతులు. బీఆర్ఎస్ నాయకులు

పెద్దశంకరంపేట/చిలిపిచెడ్/కౌడిపల్లి/వెల్దుర్తి, ఆగస్టు22: ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ పంట రుణమాఫీ చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ధర్నా చేశారు. రైతులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి దేవుళ్లపై ఒట్టు పెట్టి చెప్పి రైతులను మోసం చేశాడన్నారు. బేషరతుగా రైతులందరికీ పంట రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ అమలులో నిర్లక్ష్యం చేసినా, రైతులందరికీ మాఫీ చేయకపోయినా మళ్లీ ఆందోళన చేస్తామని హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షపాతని, వారికి న్యాయం జరిగేవరకు పోరాడుతుందని తెలిపారు. అబద్ధాలు చెప్పడం కాంగ్రెస్‌కు అలవాటని, అందరినీ మోసం చేసినట్లు రైతులను మోసం చేస్తే వారి ఉసురు తగులుతుందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఏ ఒక్కటీ అమలుచేయకపోవడం సిగ్గు చేటన్నారు. సీఎం డౌన్‌డౌన్ అంటూ నినదించారు.

27 వరకు మహిళా డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

మెదక్ మున్సిపాలిటీ, ఆగస్టు 22: ఈనెల 27వ తేదీ వరకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమాదేవి గురువారం విలేకరులకు తెలిపారు. మెదక్‌లోని గిరిజన గురుకుల సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో ఎంపీసీ, ఎంపీసీఎస్, ఎంబీజడ్సీ, బీకాం, బీఏ ప్రథమ సంవత్సరంలో మిగిలిన సీట్లకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ, మైనార్టీ విద్యార్థినులు ఒరిజనల్ సర్టిఫికెట్లతో ఇందిరాగాంధీ స్టేడియం వద్దనున్న గిరిజన గురుకుల కళాలో హాజరు కావాలని సూచించారు.

కేజీబీవీలో బదిలీలకు దరఖాస్తుల ఆహ్వానం

మెదక్ మున్సిపాలిటీ, ఆగష్టు 22: కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో తాత్కాలిక, కాంట్రాక్టు పద్ధతిపై పని చేస్తున్న సిబ్బంది బదిలీలకు దరఖాస్తు చేసుకోవాలని డీఈవో రాధాకిషన్ గురువారం ప్రకటనలో తెలిపారు. ఈనెల 23వ తేదీ వరకు https://schooledu.telangana.gov.in/ISMSలో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. స్పెషల్ ఆఫీసర్లు, పీజీసీఆర్టీలు, సీఆర్టీలు, ఏఎన్ఎమ్‌లు, అకౌంటెంట్లు, పీఈటీలు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు (రెండేండ్ల సర్వీస్ పూర్తి చేసుకున్నవారు) 24వ తేదీలోగా డీఈవో కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.

మనస్తాపం చెంది బాలిక ఆత్మహత్య

పాపన్నపేట, ఆగస్టు 22: మనస్తాపం చెందిన బాలిక ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన పాపన్నపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. టేక్మాల్ మండలం బోడగట్టుకు చెందిన మల్లేశం కూతురు కందిపల్లి చందూ (14). తొమ్మిది నెలల కిత్రం ఆమె తల్లి లింగమణి అనార్యోంతో మృతి చెందింది. దీంతో అప్పటి నుంచి తల్లి గురించి బాధపడుతుండేది. మనస్తాపం చెందిన చందూ బుధవారం రాత్రి గదిలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నది. కుటుంబసభ్యులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీంచారు. ఆమె తండ్రి మల్లేశ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గుండెపోటుతో హెచ్ఎం మృతి

రవీందర్‌గౌడ్ (ఫైల్)

రామాయంపేట, ఆగస్టు 22: రామాయంపేట హరిజనవాడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం ఐరేని రవీందర్ గౌడ్(58) గుండెపోటుతో గురువారం మృతి ఉందాడు. చాతిలో నొప్పి వస్తుందంటూ కుటుంబీకులకు బుధవారం సాయంత్రం తెలిపాడు. వెంటనే రామాయంపేటలోని ఒక దవాఖానకు, అక్కడ నుంచి హైదరాబాద్‌లోని ఒక కార్పొరేట్ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మృతి చెందాడు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325792-All
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

రైతుల నుంచి పంట రుణమాఫీ దరఖాస్తుల స్వీకరణ

రేగోడ్: మండల వ్యవసాయాధికారికి ఫిర్యాదు అందజేస్తున్న రైతులు

చిన్నశంకరంపేట: పంట రుణాల కోసం స్థానిక బ్యాంకుకు వచ్చిన అన్నదాతలు

పెద్ద శంకరపేట: రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న మండల వ్యవసాయాధికారులు

- రుణమాఫీ కోసం నోడల్ అధికారుల నియామకం
- బ్యాంకు సిబ్బంది ఇబ్బంది పెడుతున్నారు
- అర్హులైన రైతులందరికీ రుణమాఫీ అవుతుంది: ఏవోలు

మెదక్, ఆగస్టు 22 (నమస్తే తెలంగాణ): పంట రుణమాఫీ పొందని రైతుల నుంచి ఫిర్యాదులు స్వీకరించేందుకు జిల్లా స్థాయిలో ఒకరు, మండలానికి ఒక నోడల్ అధికారిని ప్రభుత్వం నియమించింది. వ్యవసాయాధికారులు లేనిచోట్ల ఏఈవోలకు బాధ్యతలు అప్పగించింది. ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు రుణమాఫీ కోసం రైతువేదికల్లో ఫిర్యాదులు స్వీకరిస్తారు. ఈ ఫిర్యాదులను క్రాప్ లోన్ వెయ్వర్ పోర్టల్‌లో ఉన్న సమాచారంతో సరి చూస్తారు. దీంతో రుణమాఫీ ఎందుకు వర్తించలేదో తెలుస్తుంది. రైతులు ఏ బ్యాంకులో ఎంత రుణం తీసుకున్నారనే వివరాలు ఉంటాయి. బ్యాంకు లోన్, ఆధార్ కార్డు వివరాలు తప్పుగా ఉంటే వాటిని సరిచేసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తారు. రేషన్‌కార్డు లేకపోతే రైతు కుటుంబంలోని ఆధార్ కార్డులు తీసుకుంటారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ జిల్లా అధికారి గోవింద్ మాట్లాడుతూ పంట రుణమాఫీ కానీ రైతులు పట్టా పాస్‌బుక్, ఆధార్ జిరాక్స్, బ్యాంకు లోన్ ఖాతా బుక్కు, దరఖాస్తుతో జత చేసి మండల వ్యవసాయ అధికారికి అందజేయాలన్నారు. వివరాలకు ఆత్మ డీపీవో ఆబేద్ 8897265949 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

పెద్దశంకరంపేటలో..

పెద్దశంకరంపేట/చిన్నశంకరంపేట/రేగోడ్, ఆగస్టు 22: రుణమాఫీ కాని రైతుల నుంచి స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయంలో గురువారం దరఖాస్తులు స్వీకరించారు. రుణమాఫీ కాని రైతులు ఆధార్‌కార్డు, పట్టాపాసుబుక్కు, బ్యాంకు ఖాతా పాసు బుక్కు, దరఖాస్తు ఫారం నింపి వాటి జిరాక్స్‌లు జత చేసి స్థానిక వ్యవసాయాశాఖ కార్యాలయంలో అందజేస్తే వాటిని ఉన్నతాధికారులకు పంపిస్తామన్నారు.ఇబ్బంది కలుగకుండా పంట రుణాలు ఇవ్వాలని బ్యాంకు అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం సూచించినప్పటికీ బ్యాంకు సిబ్బంది ఇబ్బంది పెడుతున్నారని రైతులు ఆరోపించారు. అధికారులు స్పందించి న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

సాంకేతిక కారణాల వల్లే రాలేదు: వ్యవసాయాధికారులు

రైతులకు మూడు విడతల్లో రెండు లక్షల వరకు రుణమాఫీ నిధులు జమ చేశారని ఏవోలు చెబుతున్నారు. కొంతమంది రైతులకు సాంకేతిక కారణాల వల్ల వారి ఖాతాల్లో నిధులు జమ కాలేదని, ఎలాంటి సందేహాలున్నా వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని సూచించారు. రుణమాఫీ అందుతుందని రైతులు ఆందోళన చెందకుండా వ్యవసాయ శాఖలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు.

అమ్మ పేరు మీద.. నాటుదాం ఒక మొక్క

నర్సాపూర్: మూసాపేట్‌లో మొక్కను నాటుతున్న జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్‌రావు

చిన్నశంకరంపేట: మండల కేంద్రంలో మొక్కలు నాటుతున్న ఎంపీడీవో దామోదర్

మెదక్ రూరల్: మంబోజిపల్లిలో మొక్కలు నాటిన డీఆర్‌డీవో శ్రీనివాస్

నర్సాపూర్/మెదక్‌రూరల్/చిన్నశంకరంపేట/నిజాంపేట, ఆగస్టు 22: పర్యావరణాన్ని రక్షించుకుంటే భావితరాలకు మనుగడ ఉంటుందని మెదక్ డీఆర్‌డీవో శ్రీనివాస్ అన్నారు. మేరీ లైఫ్ నాటుదాం ఒక మొక్క అమ్మ పేరు మీద.. కార్యక్రమంలో భాగంగా మెదక్ మండలంలోని మంబోజిపల్లి, మూసాపేట్ లోని అవెన్యూ ప్లాంటేషన్‌లో డీఆర్‌డీవో శ్రీనివాస్ గురువారం మొక్కలు నాటారు. నిజాంపేటలోని బీసీ కాలనీలో మొక్కలు నాటారు.

నిజాంపేటలో మొక్కలు నాటిన ఎంపీడీవో

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని పలువురు అధికారులు సూచించారు. నాటిన మొక్కలను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైనా ఉన్నదన్నారు. వనాలు ఉంటేనే వర్షాలు సమృద్ధిగా కురుస్తాయన్నారు.

ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవం

వెల్దుర్తి, ఆగస్టు 22: జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని మాసాయిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సైన్స్ ఉపాధ్యాయుల సహకారంతో చంద్రయాన్-3 నమూనాను రూపొందించారు.

చంద్రయాన్-3 నమూనాతో విద్యార్థులు, ఉపాధ్యాయులు

హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో బంద్ ప్రశాంతం

రామాయంపేటలో ర్యాలీ తీస్తున్న హిందూ ఐక్యవేదిక సభ్యులు

పాపన్నపేటలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

రామాయంపేట/పాపన్నపేట, ఆగస్టు 22: బంగ్లాదేశ్‌లో హిందువుల దేవాలయాలపై అల్లరి మూకలు దాడులకు దిగడం సహించరాని విషయమని, వెంటనే దాడులు ఆపాలని హిందూ ఐక్యవేదిక సభ్యులు డిమాండ్ చేశారు. గురువారం దాడులకు నిరసనగా రామాయంపేట, పాపన్నపేట మండలాల్లో బంద్ నిర్వహించారు. వ్యాపార, వాణిజ్య సంస్థలతో పాటు ప్రభుత్వ, పైవేటు పాఠశాలలు బంద్ పాటించాయి. హిందూ ఐక్యవేదిక సభ్యులు పెద్ద ఎత్తున పట్టణంలో ర్యాలీ చేపట్టి నినాదాలు చేశారు. బంగ్లాదేశ్‌లో శాంతి నెలకొనేలా బంగ్లాదేశ్ ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. ఆ దేశంలోని హిందువులను రక్షించాలని కోరారు.

ద్విచక్ర వాహనం దగ్ధం

రామాయంపేట, ఆగస్టు 22: ద్విచక్రవాహనాన్ని దగ్ధం చేసిన ఘటన రామాయంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని కాట్రియాల విద్యుత్ సబ్‌స్టేషన్‌లో గురువారం జరిగింది. పోలీసులు, బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామ శివారులోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఆపరేటర్‌గా మల్లేశం విధులు నిర్వహిస్తున్నాడు. తన ద్విచక్ర వాహనాన్ని రోజులాగే గేటు బయటపెట్టి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో పనిచేస్తున్నాడు. తెల్లవారు జామున చూసే సరికి బైక్‌కు మంటలంటుకుని దగ్ధం అవుతున్నది. వెంటనే అక్కడే ఉన్న బకెట్‌తో నీళ్లు చల్లి మంటలు ఆర్పేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మహిళలు స్వయంకృషితో ఎదగాలి

కౌడిపల్లి,ఆగస్టు 22: మహిళలు డ్వాక్రా సంఘాల ద్వారా బ్యాంకు రుణాలతో లబ్ధి పొంది ఆర్థికాభివృద్ధి చెందాలని సెర్ప్ జిల్లా గ్రామీణాభివృద్ధి ప్రాజెక్టు మేనేజర్ ప్ర కాశ్ పేర్కొన్నారు. గురువారం కౌడిపల్లిలోని ఐకేపీ కార్యాలయంలో మండలంలోని ఆయా గ్రామాల వీవోఏలతో గురువారం సమాఖ్య సమావేశం నిర్వహించారు. డీపీఎం మాట్లాడుతూ మహిళాశక్తి పథకం ద్వారా గ్రామ సంఘాలకు నాటుకోళ్లు, పాడిగేదెల పెంపకం, చిరువ్యాపారాలకు బ్యాంకు లిం కేజీ ద్వారా ఇస్తామని తెలిపారు. ఆసక్తి ఉన్న మహిళలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి చెందాలన్నారు. స్త్రీనిధి అసిస్టెంట్ మేనేజర్ రజిత మాట్లాడుతూ మండలంలో స్త్రీనిధి పథకం ద్వారా రూ.7 కోట్ల 66 లక్షలు రుణాలు తీసుకోగా కోటి 14 లక్షలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఏపీ ఎం సంగమేశ్వర్, సీసీలు రమేశ్, నాగరాజు, శ్రీకాంత్ , మహిళా సభ్యులు పాల్గొన్నారు.

ఎల్ ఆర్ఎస్‌ను పకడ్బందీగా అమలుచేయాలి

- కలెక్టర్ రాహుల్‌రాజ్

మెదక్, ఆగస్టు 22 (నమస్తే తెలంగాణ): ఎల్ ఆర్ఎస్‌ను పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు. లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్(LRS) మొబైల్ యాప్ ఫీల్డ్ వెరిఫికేషన్ చేసే అధికారులకు గురువారం శిక్షణ ఇచ్చారు. మెదక్ విద్యుత్ కాలనీలో అధికారులతో కలిసి యాప్ పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయి పరిశీలన మొబైల్ యాప్ ద్వారా ఫీల్డ్ వెరిఫికేషన్ అధికారులు దరఖాస్తులను ప్రాసెస్ చేసే విధానాన్ని ప్రభుత్వ నిర్దేశించిందన్నారు. మూడు నెలల గడువులోపు ఈ కార్యక్రమం పూర్తి చేయాలన్నారు. అవగాహనలో డీఎల్పీవోలకు లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీం అవగాహన చేసుకున్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా టౌన్ ప్లానింగ్ అధికారి కరుణాకర్, డీఎల్పీవోలు, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

జ్యోతిబాపూలే విద్యాలయాన్ని తనిఖీ

హవేళీఘనపూర్ మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలికల రెసిడెన్షియల్ విద్యాలయాన్ని కలెక్టర్ రాహుల్‌రాజ్ తనిఖీచేశారు. కిచెన్, వంట సామాన్లు భద్రపరిచే గది, విద్యార్థుల డార్మెటరీ, విద్యార్థులకు భోజన సౌకర్యం, క్లాస్ రూమ్స్ పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. 5 నుంచి 9వ తరగతి వరకు బాలికలకు విద్యాబోధన జరుగుతున్నదన్నారు.

జిల్లాలోని అడువుల పరిశీలన

పర్యావరణ, పర్యాటక, అడవి తోటల కార్యకలాపాలు ప్రకృతి సంపద అద్భుత ప్రతిభను చూపిస్తాయని కమిటీ సభ్యులు మిస్టర్ పాల్ గ్రోవ్, క్లర్క్, సెనేట్ అప్రాప్రియేషన్స్ కమిటీ కొనియాడింది. నర్సాపూర్, పోచారం, మెదక్ అడవులను గురువారం పరిశీలించింది. డైగ్రో ఫారెస్ట్రీ, ఫారెస్ట్ యాక్టివిటీస్, ప్లాంటేషన్ యాక్టివిటీస్, టూరిజం యాక్టివిటీస్ సుదీర్ఘంగా పరిశీలించారు.

వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలి

- జిల్లా వైద్యాధికారి శ్రీరాం

చిన్నశంకరంపేట, ఆగస్టు 22: ప్రతిఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని జిల్లా వైద్యాధికారి శ్రీరాం సూచించారు. మండలంలోని శాలిపేట శాంతికుమార్ డెంగీతో మృతి చెందిన విషయం తెలిసింది. దీంతో అప్రమత్తమైన వైద్యాధికారులు శాలిపేటలో గురువారం వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి గ్రామాన్ని సందర్శించారు. అనంతరం సిబ్బందికి సూచనలు చేశారు. ఇంటింటికీ జ్వరం సర్వే నిర్వహించారు. శాలిపేటలో శుక్రవారం వైద్య శిబిరం కొనసాగుతుందని మెడికల్ ఆఫీసర్ సాయిసింధు తెలిపారు. జిల్లా కీటక జనత వ్యాధుల ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నవీన్, జిల్లా మలేరియా అధికారి విజయేందర్, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

కొల్చారం పోలీస్‌స్టేషన్‌లో ఎస్పీ తనిఖీ

కొల్చారం, ఆగస్టు 22: కొల్చారం పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ ఉదయ్‌కుమార్ రెడ్డి గురువారం తనిఖీ చేశారు. స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలని ఎస్సై గౌస్‌కు ఆదేశించారు. ఫిర్యాదులపై వెంటనే స్పందించాలన్నారు. మండలంలోని మెదక్, హైదరాబాద్ రహదారిపై తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, అనేక మూల మలుపులతో ఉండడమే కారణమన్నారు. సీసీ కెమెరాలు పనిచేయడం లేదని, వాటిని బాగు చేయిస్తామన్నారు. ఏడుపాయల దేవస్థానంలోని మంజీరా పరీవాహక ప్రాంతంలో ఏటా సుమారు 20 మంది మృతిచెందుతున్నారని, ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్నకుమార్, మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్‌రెడ్డి, కొల్చారం సిబ్బంది పాల్గొన్నారు.

నేడు జిల్లా స్థాయిలో యోగా పోటీలు

చేగుంట, ఆగస్టు 22: జిల్లా స్థాయి యోగా పోటీలను శుక్రవారం చేగుంటలో నిర్వహించనున్నట్లు జిల్లా యోగా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కరణం గణేశ్ రవికుమార్, ప్రధాన కార్యదర్శి మేడ భుజగేందర్‌రెడ్డి గురువారం పేర్కొన్నారు. ఈ పోటీలు ఎంపిక చేగుంటలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల సీఎంఆర్ కాలనీలో శుక్రవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటలకు వరకు ఉంటుందని తెలిపారు. సబ్ జూనియర్స్ బాలురు, బాలికల వయస్సు 10 నుంచి 14 వరకు, జూనియర్లు 14 నుంచి 18 వరకు, సీనియర్లు 18 నుంచి 28 వరకు, మాస్టర్ పురుషులు, మహిళలు వయస్సు 28 నుంచి 55 వరకు ఉండాలని పేర్కొన్నారు. తమ వెంట ఆధార్‌కార్డు, బొనఫైడ్, జన్మదిన సర్టిఫికెట్, 2 పాస్ ఫొటోలు, ఎంట్రీకి సంబంధించిన దరఖాస్తు ఫారాలివ్వాలని తెలిపారు.

ఉపాధి కల్పించే పరిశ్రమలు ఏర్పాటు చేయాలి

- ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ జయచంద్రరెడ్డి

మాట్లాడుతున్న ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ జయచంద్రరెడ్డి

చేగుంట, ఆగస్టు 22: ఉపాధి కల్పించే పరిశ్రమలు ఏర్పాటు చేయడం ఎంతో అవసరమని ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ జయచంద్రరెడ్డి తెలిపారు. మండలంలోని పోతన్‌శెట్టిపల్లి గ్రామంలోని ఏర్పాటు చేయనున్న హెపాలైఫ్ సెన్సైస్ ప్రైవేటు లిమిటెడ్ పరిశ్రమ ఏర్పాటుకు రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి, ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ జయచంద్రరెడ్డి ఆధ్వర్యంలో గురువారం ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. పరిశ్రమ ఏర్పాటు వాటి సామర్థ్యం, ఉత్పత్తి, ఉద్యోగ ఉపాధి వంటి పలు అంశాలను ప్రజలకు వివరించారు. పరిశ్రమల ఏర్పాటులో ప్రజలకు ఇబ్బందులుంటే నివృత్తి చేసుకోవాలన్నారు. గ్రామంలో శిథిలావస్థలో ఉన్న పాఠశాలను కట్టించాలని, తాగు నీటి వాటర్ ప్లాట్ ఏర్పాటు చేయాలని, ఆర్వెక్షకు ఒకసారి హెల్త్ క్యాంపు నిర్వహించాలని, పేదలకోసం ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేయాలని పోతాన్‌శెట్టిపల్లి గ్రామస్తులు కోరారు. కార్యక్రమంలో మాసాయిపేట తహసీల్దార్ జ్ఞానజ్యోతి, చేగుంట ఎంపీవో ప్రవీణ్, పంచాయతీ కార్యదర్శి ప్రమోద్, పరిశ్రమ యజమాని హర్ష, ఇబ్రహీంపూర్ సొసైటీ చైర్మన్ వంటరి కొండల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నెల్లూర్, మాజీ ఉపసర్పంచ్ నాగేందర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, పెంటారెడ్డి తదితరులున్నారు.

ఆర్టీసీ బస్సు డ్రైవర్‌పై దాడి.. కేసు నమోదు

శివ్వంపేట, ఆగస్టు 22: ఆర్టీసీ బస్సు డ్రైవర్‌పై ఓ వ్యక్తి దాడి చేసిన ఘటన శివ్వంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. ఎస్సై మహిపాల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పిల్లుట్ల గ్రామానికి ఉదయం కౌడిపల్లి నుంచి మంగళపర్తి వయా పిల్లుట్లకు కమ్మరి మహేశ్, పిల్లి రాము బైక్‌పై వస్తున్నారు. వారికి బస్సు సైడ్ ఇవ్వలేదని పిల్లుట్ల బస్టాప్ వద్దకు రాగానే బస్సు డ్రైవర్ ఎల్లారెడ్డిపై దాడిచేశారు. అకారణంగా తనను కొట్టారని డ్రైవర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో ఉంది.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత


నిజాంపేట: బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న కంఠారెడ్డి తిరుపతిరెడ్డి

గ్రామానికి చెందిన కమ్మరి శ్రీహరి పెంకుటిల్లు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నేలమట్టం అయ్యింది. విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన పెద్ద అక్బర్ బాధిత కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. అదే గ్రామానికి చెందిన కూర్మ కోతోల్ల బాలమ్మ అనారోగ్యానికి గురైంది. ఆమెకు రూ.వెయ్యి అందించారు.

నిజాంపేట,ఆగస్టు 22: వెంకటాపూర్(కె) గ్రామానికి చెందిన స్వామి గుండెపోటుతో ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి గురువారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయనతో కల్వకుంట పీఏసీఎస్ చైర్మన్ అందె కొండల్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు దయాకర్, గజవాడ నాగరాజు, ధర్మారెడ్డి, సిద్ధిరాములు, భిక్షపతి, నర్సింహులు ఉన్నారు.

చిన్నశంకరంపేటలో..

చిన్నశంకరంపేట, ఆగస్టు 22: ఖాజాపూర్

బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటాం

శివ్వంపేట, ఆగస్టు 22: శివ్వంపేట బీఆర్ఎస్ కార్యకర్త కిచ్చనోల్ల వినయ్ అనారోగ్యంతో మృతిచెందాడు. మాజీ జడ్పీటీసీ పబ్బమహేశ్‌గుప్తా బాధిత కుటుంబానికి పరామర్శించి, రూ.10వేల నగదు, నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేశారు.